रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి—221

[मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

भारत का राजपत्र
# The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | बुधवार | ९ अप्रैल, २०१४/११ | चैत्र | खण्ड २३ |
| No.1 | New Delhi | Wednesday | 9 April, 2014/11 | Chaitra | Vol. 23 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | బుధవారము | 9 ఏప్రిల్, 2014/11 | చైత్ర | సంపుటము 23 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2014/Phalguna, 1935 Vijaya.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Land Ports Authority of India Act, 2010 (Act No.31 of 2010), (2) The Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Act No.23 of 2010), (3) The National Green Tribunal Act, 2010 (Act No. 19 of 2010) (4) The Prevention and Control of Infectious and Contagious Diseases in Animals Act, 2009 (Act No.27 of 2009) and (5) The Collection of Statistics Act, 2008 (Act No. 7 of 2009) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) భారత భూమార్గ ప్రాధికార సంస్థ చట్టము, 2010 (2010లోని 31వ చట్టము), (2) చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ చట్టము), (3) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 (2010లోని 19వ చట్టము) (4) జంతువులలో సాంక్రామిక మరియు అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ చట్టము, 2009 (2009లోని 27వ చట్టము) మరియు (5) గణాంకముల సేకరణ చట్టము, 2008 (2009లోని 7వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# జంతువులలో సాంక్రామిక మరియు అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ చట్టము, 2009

(2009లోని 27వ చట్టము)

[20 మార్చి, 2009]

జంతువులకు సోకే సాంక్రామిక మరియు అంటు వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు నిర్మూలనకు, అట్టి వ్యాధులు ఒక రాజ్యము నుండి మరొక రాజ్యమునకు అకస్మాత్తుగా ప్రబలడం లేదా వ్యాప్తి చెందడం నుండి నివారణకు మరియు పశువులు మరియు పశు ఉత్పత్తుల దిగుమతి మరియు ఎగుమతులను సుగమం చేయు నిమిత్తం మరియు భారతదేశపు అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చుటకుగాను మరియు దానికి సంబంధించిన లేదా దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుట కొరకైన చట్టము.

దేశములో జంతువులకు సాంక్రామిక మరియు అంటు వ్యాధులు అపరిమితంగా ఉన్నందుననూ, వీటిలో కొన్ని వ్యాధులు ప్రజలకు తీవ్రమైన భయాందోళనలను కలిగిస్తునందుననూ ఆర్థికపరమైన నష్టాలు సంభవిస్తూన్నందుననూ; మరియు

విజ్ఞాన శాస్త్ర విధానాలల్లో టీకాలు వేసే కార్యక్రమాలను వివేకవంతముగా అమలు చేయడం ద్వారాను లేదా ఇతర సముచిత మరియు సకాలంలో సత్వర చర్యలను తీసుకోవడం ద్వారాను అట్టి అనేక జంతువుల వ్యాధులను గణనీయంగా నివారించగలగ వచ్చునందుననూ; మరియు

పశువులు మరియు పశు ఉత్పత్తుల దిగుమతి మరియు ఎగుమతులను సుగమము చేయడానికి మరియు అంతర్జాతీయ ఆచరణలకు అనుగుణంగా నిర్వర్తించడానికి అట్టి చర్యలు ఆవశ్యకము అయిఉన్నందుననూ; మరియు

దేశ ఆర్థిక స్థితిగతులపై అట్టి వ్యాధులు చూపే ప్రతికూల ప్రభావాన్ని నివారించడానికి వీలుగా భారతదేశము నుండి సాంక్రామిక మరియు అంటు వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు నిర్మూలనలను జాతీయ ప్రాతిపదికపై పరిష్కరించుట కొరకు మరియు జంతువుల వ్యాధులను అంతర్ రాజ్య వ్యాప్తిని నివారణ చేయాలనే వాస్తవం తెలుసుకొన్నందుననూ; మరియు

ముఖ్యంగా కొన్ని సాంక్రామిక మరియు అంటు వ్యాధుల విషయంలో రాజ్య ప్రభుత్వముల అధికార పరిధిలో అవసరమయిన ముందు జాగ్రత్త చర్యలకు సంబంధించి మరియు సకాలంలో సముచితమైన చర్యలను అనుసరించడం ద్వారా వారి సంబంధిత ప్రాంతాల వెలుపల పశువుల కదలికలను క్రమబద్ధం చేయడానికిగాను సదరు రాజ్య ప్రభుత్వముల క్రియాశీలకమైన ప్రమేయంతో జాతీయ స్థాయి నిర్వహణను చేపట్టవలసి ఉన్నందుననూ; మరియు

అంతర్జాతీయ డెస్ ఇపైజూటీస్ కార్యాలయం, పారిస్ కు భారతదేశం సభ్య దేశమై నందుననూ మరియు సదరు వ్యవస్థ సాధారణ బాధ్యతలు, నిర్ణయాలు మరియు సిఫారసులను అమలు చేయవలసిన అవసరము ఉన్నందుననూ మరియు సదరు వ్యవస్థ నిబంధించిన అంతర్జాతీయ జంతు ఆరోగ్య స్మృతికి బద్ధమై ఉండవలసిన ఆవశ్యకత ఉన్నందుననూ;

భారత గణ రాజ్యపు అరవయ్యవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - I
## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును జంతువులలో సాంక్రామిక మరియు అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ చట్టము, 2009 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన* అమలు లోనికి వచ్చును; మరియు ఈ చట్టపు వేరు వేరు నిబంధనలను అమలుచేయుటలో వేరు వేరు రాజ్యములకు లేదా అందులో చేరివున్న వేరు వేరు ప్రాంతములకు వేరు వేరు తేదీలను నియతము చేయవచ్చును, మరియు ఈ చట్టము ప్రారంభమునకుగాను ఈ చట్టపు ఏదేని అట్టి నిబంధనలోని ఏదేని నిర్దేశమును ఏదేని రాజ్యము లేదా ప్రాంతమునకు లేదా నిబంధన విషయంలో ఈ చట్టము అమలులోనికి వచ్చుటకు నిర్దేశించిన విధంగా నిబంధనకు లేదా సందర్భానుసారంగా ఆ నిబంధన అట్టి రాజ్యము లేదా ప్రాంతమునకు సంబంధించినదిగా అన్వయించుకొనవలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి వేరు అర్థము ఉన్ననే తప్ప,-

(ఎ) "జంతువు" అనగా,-

(i) పశువు, గేదె, గొర్రె, మేక, జడలబర్రె, మిథున్;

(ii) కుక్క, పిల్లి, పంది, గుర్రం, ఒంటె, గాడిద, కంచర గాడిద, కోళ్ళు వగైరా, తేనెటీగలు; మరియు

(iii) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర జంతువు లేదా పక్షి అని అర్థము.

(బి) "చెక్ పోస్ట్" అనగా ఈ చట్టము నిమిత్తం జంతువులను తనిఖీ చేసేందుకు డైరెక్టరుచే స్థాపించబడినట్టి ఏదేని స్థలం అని అర్థము;

(సి) "సమర్థ అధికారి" అనగా 17వ పరిచ్ఛేదము క్రింద సమర్థ అధికారిగా అధిసూచించబడిన ఎవరేని వ్యక్తి లేదా ప్రభుత్వ అధికారి అని అర్థము;

* 24-08-2009, ఎస్.ఓ.2158(అసాధారణ), తేదీ 25.08.2009 ద్వారా

(డి) "నిర్బంధంగా టీకాలు వేయుట" అనగా ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని అనుసూచిత వ్యాధి విషయంలో ఏదేని జంతువుకు టీకాలు వేయుట తప్పనిసరి అని అర్థము;

(ఇ) "నియంత్రిత ప్రాంతము" అనగా 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రాజ్య ప్రభుత్వముచే ప్రఖ్యానించబడినట్టి ఏదేని స్థానిక ప్రాంతము అని అర్థము;

(ఎఫ్) "లోపభూయిష్ఠమయిన టీకా మందు" అనగా గడువు తీరిన, సీలు తొలగించిన, కలుషితమయిన, తగువిధంగా నిల్వచేయని, లేబిల్ లేకుండా లేదా వికృతమైన లేబుల్‌తో ఉన్న ఏదేని టీకా మందు అని అర్థము;

(జి) రాజ్యమునకు సంబంధించి "డైరెక్టరు" అనగా, ఈ చట్టము క్రింద ఆ విధముగా రాజ్య ప్రభుత్వముచే అధిసూచించబడిన పశు సంవర్ధన శాఖ లేదా పశు వైద్య సేవలు లేదా రెండింటికి ఇన్-ఛార్జిగా ఉన్న ఎవరేని అధికారి అని అర్థము;

(హెచ్) "స్వేచ్ఛాయుత ప్రాంతము" అనగా 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ఆవిధముగా ప్రఖ్యానించబడిన ఏదేని నియంత్రిత ప్రాంతము అని అర్థము;

(ఐ) "సాంక్రామిక వ్యాధి సోకిన జంతువు" అనగా ఏదేని అనుసూచిత వ్యాధికి సంబంధించి సాంక్రామికవ్యాధి సోకిన జంతువు అని అర్థము;

(జె) "సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతము" అనగా 20వ పరిచ్ఛేదము క్రింద ఆ విధముగా ప్రఖ్యానించబడిన ప్రాంతము అని అర్థము;

(కె) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(ఎల్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఎమ్) "ప్రచురణ" అను పదములో మాధ్యమము లేదా వార్తా పత్రిక లేదా ఏదేని ఇతర ప్రజా బాహుళ్య సంబంధిత మాధ్యమము ద్వారాను మరియు ఆ ప్రాంతములో బిగ్గరగా వినిపించడం మరియు దండోరా వేయడం ద్వారా ప్రఖ్యానించబడినట్టి స్థానిక సంసూచన సాధనముల ద్వారా స్థానిక సమాచారాన్ని ప్రచారము చేయడం చేరి ఉంటుంది;

(ఎన్) "క్వారంటైన్ క్యాంపు" అనగా ఈ చట్టము నిమిత్తం జంతువులు మరియు పక్షుల క్వారంటైన్ కుగాను ప్రఖ్యానించబడిన ఏదేని స్థలము అని అర్థము;

(ఓ) "అనుసూచిత వ్యాధి" అనగా అనుసూచిలో చేర్చబడిన ఏదేని వ్యాధి అని అర్థము;

(పి) "పశు వైద్యుడు" అనగా గుర్తింపు పొందిన పశు వైద్య అర్హత కలిగి ఉన్న వ్యక్తి అని అర్థము, మరియు ప్రస్తుతం అమలులో ఉన్న శాసనం క్రింద జంతువ్యాధులకు చికిత్స చేయుటకు అతనిని అనుమతించడమవుతుంది;

(క్యూ) "పశు వైద్యాధికారి" అనగా 3వ పరిచ్ఛేదపు ఖండం (బి) క్రింద ఆ విధముగా రాజ్య ప్రభుత్వముచే నియమించబడిన ఎవరేని అధికారి అని అర్థము;

(ఆర్) గ్రామానికి సంబంధించి "గ్రామ అధికారి" అనగా రాజ్య ప్రభుత్వం విహితపరచిన అర్హతల ప్రకారం ఆ విధముగా ప్రాధికారమీయబడిన లేదా నియోగించబడిన ఎవరేని వ్యక్తి అని అర్థము.

## అధ్యాయము - II
## అనుసూచిత వ్యాధుల నియంత్రణ.

పశు వైద్యాధికారుల నియామకము.

3. రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా,-

(ఎ) తనిఖీని చేపట్టడం కోసం పశు వైద్యులుగా రాజ్య ప్రభుత్వము యుక్తమని భావించునంతమంది వ్యక్తులను మరియు వారి వారి సంబంధిత అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులను నిర్దిష్టపరుస్తూ; మరియు

(బి) సదరు అధిసూచనలో నిర్దిష్టపరచిన విధముగా తమ అధికారితా పరిధిలోని స్థానిక హద్దుల లోపల తమ అధికారములను వినియోగిస్తూ, తమ కర్తవ్యములను నిర్వర్తించు పశు వైద్యాధికారులుగా, తాను యుక్తమని భావించునంత మంది పశు వైద్యులను నియమించవచ్చును.

బాధ్యతాయుతముగా అనుసూచిత వ్యాధులను నివేదించుట.

4.(1) ప్రతి యజమాని, లేదా ఎవరేని ఇతర వ్యక్తి, ప్రభుత్వేతర వ్యవస్థ, పబ్లిక్ నియామకములు లేదా గ్రామ పంచాయతీ ఏదేని జంతువు యొక్క ఇన్-ఛార్జి అయిన వ్యక్తి అతడు లేదా అది, అనుసూచిత వ్యాధికి సంబంధించి సాంక్రామికవ్యాధి సోకి ఉండవచ్చునని విశ్వసించడానికి కారణం ఉన్న యెడల ఆ వాస్తవాన్ని గ్రామ అధికారి లేదా గ్రామపంచాయతీ ఇన్-ఛార్జికి నివేదించాలి. దానిని గ్రామ పంచాయతి ఇన్-ఛార్జి వ్రాతపూర్వకంగా సమీపంలో అందుబాటులో ఉన్న పశు వైద్యునికి నివేదించవలెను.

(2) ఏదేని వ్యాధి అకస్మాత్తుగా ప్రబలిన విషయాన్ని నివేదించడం కోసం, గ్రామ అధికారి తన అధికార పరిధి లోపల గల ప్రాంతాన్ని సందర్శించవలెను.

(3) ప్రతి పశు వైద్యుడు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నివేదిక అందిన మీదట లేదా ఇతర విధముగా, ఏదేని జంతువుకు అనుసూచిత వ్యాధికి సంబంధించి సాంక్రామిక వ్యాధి సోకినదని, తనకు విశ్వసించడానికి కారణం ఉన్న యెడల, పశు వైద్యాధికారికి ఆ విషయాన్ని నివేదించవలెను.

(4) ఏదేని రాజ్యములో ఏదేని జంతువుకు సంబంధించి ఏదేని అనుసూచిత వ్యాధి సంభవించినపుడు, వ్యాధి వ్యాప్తిపై తగు నివారణ చర్యలు తీసుకునే నిమిత్తం, అట్టి సంఘటన జరిగిన ప్రదేశానికి పొరుగున ఉన్న రాజ్యాల డైరెక్టర్లకు, డైరెక్టరు సమాచారమును తెలియజేయవలెను.

సాంక్రామిక వ్యాధి సోకిన జంతువులను వేరుగా ఉంచు కర్తవ్యము.

5.(1) జంతువు యొక్క ప్రతి యజమాని లేదా ఇన్-ఛార్జి అయిన వ్యక్తి అనుసూచిత వ్యాధికి సంబంధించిన సాంక్రామిక వ్యాధి సోకినదని తాను విశ్వసించుటకు కారణం ఉన్న యెడల, అట్టి జంతువును వేరు చేయవలెను, మరియు ఆరోగ్యంగా ఉన్న ఇతర అన్ని జంతువుల నుండి దానిని దూరంగా ఉంచవలెను, మరియు ఏదేని ఇతర జంతువుతో కలవకుండా సాంక్రామికవ్యాధి సోకిన జంతువును నివారించడానికి సాధ్యమయిన అన్ని చర్యలను తీసుకోవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన జంతువు యొక్క యజమాని లేదా ఇన్-ఛార్జ్ గా వున్న లేదా నియంత్రణ కలిగిఉన్న ఇతర వ్యక్తి ఆ జంతువును నిర్బంధంలో ఉంచవలెను మరియు ఉమ్మడి స్థలంలో మేత మేయడం నుండి లేదా పాత్ర, కొలను, సరస్సు లేదా నదితో సహా ఏదేని ఉమ్మడి ప్రదేశంలో నీరు త్రాగుట నుండి దానిని నివారించాలి.

(3) పురపాలిక, పంచాయతీ లేదా ఇతర స్థానిక పరిపాలన ద్వారా సాంక్రామిక వ్యాధి సోకిన జంతువులన్నింటిని వేరుగా ఉంచవలెను.

నియంత్రిత ప్రాంతములు మరియు స్వేచ్ఛాయుత ప్రాంతముల అధిసూచన.

6.(1) ఏదేని అనుసూచిత వ్యాధిని నివారించు, నియంత్రించు లేదా నిర్మూలించు ఉద్దేశ్యముతో, రాజ్య ప్రభుత్వము, అధిసూచన ద్వారా జంతువు యొక్క ఏవేని జాతులకు ఏదేని అనుసూచిత వ్యాధి సోకిన విషయంలో మరియు సదరు అధిసూచనలో నిర్దిష్టపరచిన వ్యాధికి గురికాగలవని భావించబడిన ఏవేని ఇతర జాతుల విషయంలో నియంత్రిత ప్రాంతముగా ఏదేని ప్రాంతాన్ని అధిసూచించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ అయిన అధిసూచన సారాంశమును రాజ్య ప్రభుత్వము ఆ ప్రాంతములోని స్థానిక వార్తాపత్రికలో అందరికి తెలిసే భాషలో ప్రచురించుట ద్వారాను, బిగ్గర స్వరంతో ప్రఖ్యానించుట ద్వారాను మరియు దండోరా వేయుట ద్వారాను తెలియజేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది అధిసూచన జారీ అయినపుడు, నియంత్రిత ప్రాంతములోని జంతువుల జాతులన్నింటికి రాజ్య ప్రభుత్వము బహిరంగ నోటీసు ద్వారా ఆదేశించునట్టి రీతిలో, అట్టి సమయము లోపల ఆ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించవలెను మరియు ఆ వ్యాధి నివారణకు అట్టి ఇతర చర్యలను తీసుకోవలెను.

(4) అవసరమయిన టీకామందును రాజ్య ప్రభుత్వము అందుబాటులో ఉంచవలెను మరియు జంతువుకు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద తప్పనిసరిగా టీకాలు వేయించుట దాని ప్రతి యజమాని లేదా ఇన్-ఛార్జి అయిన వ్యక్తి యొక్క బాధ్యతగా ఉండవలెను.

(5) ఏదేని నియంత్రిత ప్రాంతములో, ఏవేని జంతు జాతులపై ప్రభావం చూపగల అనుసూచిత వ్యాధులలో ఏదీ నెలకొని ఉండలేదని డైరెక్టరు నుండి గాని లేదా ఇతర విధముగాగాని అందిన నివేదికపై రాజ్య ప్రభుత్వము సంతృప్తి చెందినపుడు, తాను అధిసూచన ద్వారా జంతువు యొక్క నిర్దిష్ట జాతులకు సంబంధించి ఆ వ్యాధి విషయములో ఆ ప్రాంతమును స్వేచ్ఛాయుత ప్రాంతముగా ప్రఖ్యానము చేయవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (5) క్రింద అధిసూచన జారీచేయబడినపుడు, నిర్దిష్ట వ్యాధి విషయములో తగువిధముగా వ్యాధి నిరోధక టీకాలు వేసిననే తప్ప, స్వేచ్ఛాయుత ప్రాంతమునకు సంబంధించిన జాతుల లేదా ఏదేని ఇతరవిధంగా భావించబడిన జాతుల ఏ జంతువునుగాని స్వేచ్ఛాయుత ప్రాంతములో ప్రవేశించడానికి అనుమతించరాదు.

నియంత్రిత ప్రాంతము నుండి జంతువుల కదలికను నిషేధించుట.

7.(1) ఏవేని జంతుజాతులకు ఏదేని వ్యాధి సోకగల ఏదేని ప్రాంతాన్నీ నియంత్రిత ప్రాంతముగా ప్రఖ్యానిస్తూ 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ అయినపుడు, ఆ జాతులకు సంబంధించిన ఏ జంతువునుగాని దానిని ఉంచిన ప్రదేశము నుండి వెలుపలికి సంచరించనీయరాదు.

(2) ఏదేని ప్రాంతము విషయములో ఏదేని అనుసూచిత వ్యాధి నియంత్రణ, నివారణ లేదా నిర్మూలన నిమిత్తం డైరెక్టరు, ఆ ప్రాంతములో నిర్దిష్టపరచిన ఏవేని జాతులకు చెందిన జంతువులన్నింటిని వాటిని ఉంచిన ప్రదేశము నుండి మరొక ప్రదేశమునకు సంచరించకుండా అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా నిషేధించ వచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో ఉన్నదేదియు -

(ఎ) జంతువుకు టీకాలు వేయడం ద్వారా వ్యాధి నిరోధించే నిమిత్తం, దానిని ఉంచిన ప్రదేశం నుండి వ్యాధి నిరోధక టీకాలు వేయు సమీప ప్రదేశం వరకు జంతువును తీసుకొని వెళ్ళేంత వరకు నిర్దేశించిన ఏదేని జంతువు కదలికను; లేదా

(బి) నిర్దిష్ట వ్యాధికిగాను జంతువుకు తగువిధంగా వ్యాధి నిరోధక టీకావేయడమయిందని సూచిస్తూ టీకాలు వేసినట్లుగా మాన్యమైన ధ్రువపత్రం వెంటఉండి వ్యాధి నిరోధక టీకాలు వేయడమయిందని తగిన గుర్తును అది కలిగియున్నంత వరకు ఏదేని అట్టి జంతువు కదలికను
నిషేధించినట్లు భావించరాదు.

టీకాలు వేయుట, గుర్తుపెట్టుట మరియు టీకాలు వేసినట్లు ధ్రువ పత్రమును జారీచేయుట.

8.(1) టీకాలను వేయుటకు ప్రస్తుతం అమలులో ఉన్న శాసనం క్రింద సమర్థత గల ఎవరేని వ్యక్తి జంతువుకు టీకాను వేయవచ్చును, మరియు టీకాలు వేసినట్లుగా ధ్రువ పత్రమును జారీచేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధలను పాటిస్తూ ఏదేని అనుసూచిత వ్యాధికి ఏదేని జంతువుకు టీకాలు వేయునపుడు, జంతువుకు టీకాలు వేయు వ్యక్తి ముద్ర వేయించుట, పచ్చబొట్టు పొడిపించుట, చెవికి గుది గుచ్చింపచేయుట ద్వారా లేదా సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వు ద్వారా డైరెక్టరు ఆదేశించునట్టి ఇతర రీతిలో ఒక గుర్తును పెట్టించవలెను మరియు డైరెక్టరు ఇతర విధముగా నిర్ధిష్టపరిస్తేనే తప్ప వాటిని తొలగించరాదు.

(3) టీకాలను వేసినట్లు ధ్రువపత్రమును జారీచేయు ప్రాధికారి టీకా వేసిన తేదీని, టీకామందు తయారీ మరియు గడువు ముగింపు తేదీలను నిర్ధిష్టపరచవలెను మరియు సదరు నిర్దిష్ట టీకామందు మాన్యమయ్యే గడువు తేదీని కూడా తెలియజేయవలెను.

టీకా ధ్రువపత్రములో ఉండవలసిన అంశములు.

9. ఈ చట్టము క్రింద జారీచేసిన ప్రతి టీకా ధ్రువపత్రము కేంద్ర ప్రభుత్వము విహితపరచినట్టి ప్రరూపములో మరియు అట్టి వివరములు కలిగి ఉండవలెను.

నియంత్రిత ప్రాంతము మరియు స్వేచ్ఛాయుత ప్రాంతములలోకి జంతువుల ప్రవేశ, నిష్క్రమణలు.

10.(1) ఏవేని జంతుజాతులకు ఏదేని వ్యాధిసోకిన సందర్భములలో 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ప్రాంతము ఒక నియంత్రిత ప్రాంతముగా ప్రఖ్యానించ బడినపుడు, 16వ పరిచ్ఛేదములో నిబంధించబడినట్లు తప్ప, ఆ జాతులకు చెందిన ఏ జంతువునుగాని ఆ ప్రాంతము నుండి వెలుపలికి తీసుకొని వెళ్ళుట లేదా లోపలికి తీసుకొని వచ్చుట జరగరాదు.

(2) ఆ జాతులకు చెందిన జంతువులకు కూడ సాంక్రామిక వ్యాధి సోకే అవకాశం ఉన్న యెడల, డైరెక్టరు అధికారిక రాజపత్రములోను మరియు అందరికీ తెలిసే భాషలో కనీసం ఒక దినసరి స్థానిక వార్తాపత్రికలో ప్రచురణ చేస్తూ ప్రఖ్యానించుట ద్వారా ఉప-పరిచ్ఛేదము (1)లోని నిషేధమును ఏవేని ఇతర జంతు జాతులకు కూడా విస్తరింప జేయవచ్చును.

(3) సరుకులు లేదా జంతువును తరలించే రవాణాదారు 16వ పరిచ్ఛేదపు నిబంధలను పాటించిననే తప్ప, నియంత్రిత ప్రాంతము, స్వేచ్ఛాయుత ప్రాంతము లేదా సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతము నుండి లేదా వెలుపలకు ఏదేని జంతువును భూమార్గము, సముద్ర మార్గము లేదా వాయు మార్గము ద్వారా అతను తీసుకొనిపోరాదు.

(4) ఉప-పరిచ్ఛేదము (1) నుండి (3)లలో ఉన్నదేదియు, ఆ ప్రాంతములోని ఏదేని ప్రదేశములో జంతువును క్రిందకు దించనంత వరకు (ప్రయోజనము లేదా కాలావధి దేనికొరకైనను) తత్సమయమున నియంత్రిత ప్రాంతము లేదా సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతముగా ప్రఖ్యానించబడిన ఏదేని ప్రాంతము గుండా ఆ ఉప-పరిచ్ఛేదములలో నిర్దేశించబడిన ఏదేని జంతువును రైలు మార్గము ద్వారా రవాణాచేయడానికి వర్తించదు:

అయితే, రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా రాజ్యము లోపల ఏదేని స్థానిక ప్రాంతము గుండా అట్లు తీసుకొనిపోవు ఏవేని జంతు జాతులకు ఆ అధిసూచనలో నిర్దిష్టపరచినట్టి రీతిలో మరియు అట్టి సమయం లోపల అట్టి అనుసూచిత వ్యాధికి తగువిధముగా వ్యాధి నిరోధక టీకాలు వేయవలయుననియు మరియు ఆ ప్రాంతముగుండా రైలు మార్గాల ద్వారా జంతువులను రవాణా చేయుటకు టీకాలను వేసిన ధ్రువ పత్రము ముందుగా ఆవశ్యకమనియు ప్రఖ్యానించవచ్చును:

అయితే, ఇంకను, మొదటి మినహాయింపులో నిర్దేశింపబడిన విధముగా ఏదేని అధిసూచన జారీచేయబడినపుడు, రాజ్య స్థానిక ప్రాంతము గుండా జంతువును రవాణా చేసే ముందు దానికి వ్యాధి నిరోధక టీకాలను వేసిన విషయం గురించి వారు సంబంధిత రైల్వే ప్రాధికారులు సంతృప్తి చెందడానికి వీలుగా వారికి ఆ వాస్తవాన్ని తెలియచేయుట రాజ్య ప్రభుత్వము యొక్క కర్తవ్యమై ఉండును.

నియంత్రిత ప్రాంతములకు సంబంధించి ముందు జాగ్రత్త, చర్యలు.

11. ఏ వ్యక్తి,-

(ఎ) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచించబడిన ఏదేని అనుసూచిత వ్యాధితో సాంక్రామిక వ్యాధికి గురైన లేక సాంక్రామిక వ్యాధి సోకినదని హేతుబద్ధంగా అనుమానించబడిన, జీవించి ఉన్న లేక మృతి చెందిన ఏదేని జంతువును;

(బి) అట్టి వ్యాధితో సాంక్రామిక వ్యాధి సోకిన ఏదేని జంతువుతో సంబంధము ఉన్న లేదా అధిసూచించబడిన వ్యాధికి సంబంధించి సాంక్రామిక వ్యాధిని ఏదేని రీతిలో తీసుకొని పోగల ఏదేని పశుగ్రాసం, పడక లేదా ఇతర సామగ్రిని; లేక

(సి) అట్టి జంతువు యొక్క మృత కళేబరం, చర్మం లేక దాని ఏదేని భాగము లేదా దానికి సంబంధించిన

నియంత్రిత వస్తువును ప్రాంతము నుండి వెలుపలికి తీసుకొని పోరాదు.

నియంత్రిత ప్రాంతము లలో మార్కెట్లు, సంతలు, ప్రదర్శన మొదలైన వాటిని నిషేధించుట.

12. ఏ వ్యక్తి, వ్యవస్థ లేదా సంస్థ నియంత్రిత ప్రాంతములో ఏవేని జంతు జాతులను గుంపులుగా ఏర్పరుచుట లేదా సమూహపరచుటతో కూడి ఉన్న ఏదేని జంతువుల మార్కెట్టు, జంతువుల సంత, జంతువుల ప్రదర్శన లేక ఏదేని ఇతర కార్యాకలాప నిర్వహణను నిర్వ ర్తించరాదు:

అయితే, సమర్థ అధికారి, స్వయముగా లేదా ఈ విషయంలో ఆయనకు దరఖాస్తు చేసిన మీదట ఆ జాతులకు చెందిన జంతువులు అనుసూచిత వ్యాధికి గురిఅయ్యే భావన లేదని మరియు అవి ఆ వ్యాధిని వెంట తీసుకొని పోయే సామర్థ్యం లేని సందర్భంలో, ప్రజా ప్రయోజనం దృష్ట్యా అట్టి సడలింపు ఇవ్వడం ఆవశ్యకమని తాను సంతృప్తి చెందిన యెడల, ఏవేని జంతుజాతులకు సంబంధించిన నిషేధమును సడలించవచ్చును.

సాంక్రామిక వ్యాధి సోకిన జంతువులను మార్కెటులోకి మరియు ఇతర ప్రదేశములలోనికి తీసుకొనివచ్చుటపై నిషేధము.

13. ఏ వ్య క్తియు, అనుసూచిత వ్యాధికి సంబంధించి సాంక్రామిక వ్యాధి సోకిన ఏదేని జంతువును మార్కెటు, సంత, ప్రదర్శన లేదా జంతువు మందలలోనికి లేదా ఏదేని బహిరంగ ప్రదేశమునకు తీసుకొని రాకూడదు లేదా తీసుకొని వచ్చుటకు ప్రయత్నించరాదు.

చెక్ పోస్టులు మరియు క్వారంటైన్ క్యాంపులు.

14.(1) డైరెక్టరు ఈ క్రింది వాటి కొరకు గాను అవసరమైనంత వరకు రాజ్యం లోపల అనేక క్వారంటైన్ క్యాంపులు మరియు చెక్ పోస్టులను ఏర్పాటుచేయవచ్చును-

(ఎ) ఏదేని అనుసూచిత వ్యాధితో బాధపడుతున్న జంతువులను లేదా సాంక్రామిక వ్యాధి సోకినట్టి జంతువుతో కలసి తిరుగుతున్న లేదా ఏదేని అట్టి సాంక్రామిక వ్యాధి సోకిన జంతువు సమీపంలో ఉంచిన జంతువులను నిరోధించుట కొరకు;

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ అయిన అధిసూచన, లేదా 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జారీ అయి అమలులో ఉన్న ఉత్తర్వు వర్తించు జంతుజాతులకు చెందిన ఏదేని జంతువు ఏదేని నియంత్రిత ప్రాంతము లేదా సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతము లేదా స్వేచ్ఛాయుత ప్రాంతములోకి ప్రవేశించుటను లేదా వాటి నుండి నిష్క్రమించుటను నివారించుట కొరకు.

(2) నిరోదించవలసిన, పరీక్షించవలసిన, టీకాలు వేయవలసిన లేదా గుర్తు వేయవలసిన ఏదేని జంతువును, సమర్థ అధికారి ఆదేశించునట్టి కాలావధి పాటు క్వారంటైన్ క్యాంపులో ఉంచవలెను.

(3) క్వారంటైన్ క్యాంపులో నిరోధించిన ప్రతీ జంతువును క్యాంపు ఇన్-ఛార్జి అయిన వ్యక్తి సంరక్షణలో ఉంచవలెను మరియు దానికి టీకాలు వేసి మరియు గుర్తు వేయవలెను.

(4) క్వారంటైన్ క్యాంపు యొక్క ఆఫీసర్ ఇన్-ఛార్జి స్టేషన్ నుండి జంతువును విడుదల చేసే సమయంలో, జంతువుకు సంరక్షకునిగా ఉన్న వ్యక్తికి రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములో అనుజ్ఞాపత్రమును మంజూరు చేయవలెను, మరియు అట్టి ప్రతీ వ్యక్తి ఎవరేని సమర్థ అధికారి కోరినపుడెల్లను ఆవిధంగా అనుజ్ఞా పత్రము సమర్పించుటకు బద్ధుడై ఉండవలెను.

చెక్ పోస్టులు మరియు క్వారంటైన్ క్యాంపుల వద్ద జంతువులను పరీక్షించుట మరియు నిరోధించుట.

15.(1) ఏదేని చెక్ పోస్టు లేదా క్వారంటైన్ క్యాంపు ఇన్-ఛార్జి అయిన ప్రతీ వ్యక్తి, చెక్ పోస్టు వద్ద నిలుపుదల చేసిన లేదా అక్కడ నిరోధించిన లేదా క్వారంటైన్ క్యాంపు వద్ద నిరోధించిన ఏదేని జంతువును పరీక్షించవలెను.

(2) పరీక్షించు నిమిత్తం లేదా తప్పనిసరిగ టీకాల నిర్వహణ నిమిత్తం చెక్ పోస్టు వద్ద లేదా క్వారంటైన్ క్యాంపు వద్ద జంతువును పరీక్షించు రీతి మరియు నిరోధించు కాలావధి జంతువులకు గుర్తువేయుట మరియు ఏదేని జంతువు ప్రవేశం విషయములో అనుజ్ఞా పత్రమును జారీచేయు ప్రరూపము మరియు రీతి రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టి విధముగా ఉండవలెను.

నియంత్రిత మరియు స్వేచ్ఛాయుత ప్రాంతములలోనికి టీకాలు వేసిన జంతువుల ప్రవేశము మరియు నిష్క్రమణ.

16. 10వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికినీ, ఏదేని అనుసూచిత వ్యాధికి సంబంధించి నియంత్రిత లేదా స్వేచ్ఛాయుత ప్రాంతముగా ప్రఖ్యానించబడిన సంబంధిత జంతు జాతులకు చెందియుండి ఆ వ్యాధికిగాను తగువిధముగా టీకాలు వేయబడిన జంతువును ఆ వ్యాధికి గాను టీకాలు వేయుట జరిగినదని మరియు ఆ తర్వాత ఇరవై ఒక్క రోజులకు తక్కువకాని కాలావధి గడచినదని తెలియజేసే ఒక ధ్రువపత్రమును సమర్పించిన మీదట నియంత్రిత ప్రాంతము లేదా స్వేచ్ఛాయుత ప్రాంతములోకి లేదా వాటి వెలుపలకు తీసుకొని పోవుటకు లేదా ఏదేని ఇతర ప్రాంతములోకి తీసుకొని వచ్చుటకు అనుమతించవలెను.

సమర్థ అధికారుల నియామకము.

17. రాజ్య ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను సక్రమంగా అమలుపరచుటకు గాను, ఈ చట్టము క్రింద సమర్థ అధికారిగా ఏదేని అధికారమును వినియోగించుటకు లేదా ఏదేని కర్తవ్యమును నిర్వహించుటకు అధిసూచన ద్వారా, ఎవరేని వ్యక్తికి ప్రాధికారమీయవచ్చును, అతడు అధిసూచనలో నిర్దిష్టపరచబడిన విధముగా తన అధికారితా పరిధిలోని స్థానిక హద్దుల లోపల అట్టి అధికారములను మరియు అట్టి కర్తవ్యములను వినియోగించుకొనవలెను.

వాహకులను శుభ్రపరచుట మరియు క్రిమిసంహారకముగా ఉంచుట.

18.(1) ప్రతీ సామాన్య వాహకుడు, నౌక అయినను లేదా వాహనము అయినను ఆ నౌక లేక వాహనములో ఏదేని జంతువును రవాణాచేయుటకు ముందు మరియు అటు తర్వాత తక్షణమే వాటిని శుభ్రపరచి, క్రిమిసంహారకంగా ఉండే విధముగా చేయవలెను, మరియు అంతేకాకుండా, రవాణాలో జంతువును ఉంచిన ఏదేని ఇతర ప్రదేశమును కూడా ఆ విధముగానే శుభ్రపరచి క్రిమిసంహరకముగా ఉంచవలెను.

(2) ఏవేని జాతులకు చెందిన జంతువుకు సోకిన ఏదేని అనుసూచిత వ్యాధి విషయములో, ఏదేని ప్రాంతము ఒక నియంత్రిత ప్రాంతముగా లేదా స్వేచ్ఛాయుత ప్రాంతముగా ప్రఖ్యానించబడినపుడు, ఆ జాతులకు చెందిన ఏదేని జంతువు రవాణా చేయ బడినట్టి వాహనమును, తగువిధముగా శుభ్రపరచి, క్రిమిసంహారకముగా ఉంచవలసిందిగా, డైరెక్టరు, అధికారిక రాజపత్రములోను మరియు స్థానిక వార్తాపత్రికలోను అందరికి తెలిసే భాషలో తగు రీతిగా ప్రచురించిన ఉత్తర్వు ద్వారా, అట్టి వాహనపు ప్రతి యజమానిని ఆదేశించవచ్చును.

ప్రవేశించుటకు మరియు పరీక్షించుటకు అధికారములు.

19. ఈ చట్టము యొక్క నిబంధనలు లేదా దాని క్రింద చేసిన నియమములు లేదా ఉత్తర్వులు అమలు జరిగేటట్లు చూచు నిమిత్తం ఎవరేని పశు వైద్య అధికారి లేదా ఇతర సమర్ధ అధికారి ఏదేని భూమి లేదా భవనము లేదా ప్రదేశము, నౌక లేక వాహనములోనికి ప్రవేశించి, అట్టి అమలుకు బాధ్యులయిన వ్యక్తులచే వాటిని పరీక్షింపజేయవచ్చును.

## అధ్యాయము - III
## సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతములు.

సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతములను ప్రఖ్యానించుట.

20. పశు వైద్యాధికారి, పశు వైద్యుని నుండి నివేదిక అందిన మీదట లేదా ఇతర విధముగా, అతను తన అధికారితా పరిధి క్రిందకు వచ్చే ఏదేని ప్రదేశము లేదా ప్రాంగణములో, ఏదేని అనుసూచిత వ్యాధితో జంతువుకు సాంక్రామిక వ్యాధి సోకినదని సంతృప్తి చెందిన యెడల లేదా సాంక్రామిక వ్యాధిసోకినదని తనకు విశ్వసించుటకు కారణం ఉన్న యెడల, దానిని ఉంచవచ్చును, అధిసూచన ద్వారా మరియు కనీసం ఒక స్థానిక వార్తా పత్రికలో అందరికీ తెలిసే భాషలో ప్రచురించుట ద్వారాను మరియు బిగ్గర స్వరముతో ప్రఖ్యానించుట ద్వారా మరియు దండోరా వేయుట ద్వారా, ఆయన యుక్తమని భావించునట్టి ప్రాంతమును (పైన పేర్కొనిన ప్రదేశము లేదా ప్రాంగణముతోసహా) సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతముగా ప్రఖ్యానించవలెను.

సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతములను ప్రఖ్యానించుట వలన ప్రభావము.

21.(1) 20వ పరిచ్ఛేదము క్రింద ఒక ప్రాంతము సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతముగా ప్రఖ్యానించబడినపుడు, నియంత్రిత ప్రాంతమునకు సంబంధించి వర్తించునటు వంటి ఈ చట్టము యొక్క అన్ని నిబంధనలు, "నియంత్రిత ప్రాంతము" అను పదములకు బదులుగా "సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతము" అను పదములను ఉంచినపుడు వర్తించు నిబంధనలు సందర్భోచితముగా దానికి వర్తింపచేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఉన్న నిబంధనల సాధారణతకు భంగము కలుగకుండా, ఈ క్రింది తదుపరి నిబంధనలు సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతమునకు సంబంధించి వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) ఏదేని అనుసూచిత సాంక్రామిక వ్యాధి సోకినదని లేదా సాంక్రామిక వ్యాధికి గురికాగలదని హేతుబద్ధంగా విశ్వసించిన ఆ ప్రాంతములోని ఏదేని జంతువు విషయములో, యజమాని లేదా జంతువుకు బాధ్యత వహించిన ఇతర వ్యక్తి వెంటనే పశు వైద్యునిచేత దానికి చికిత్స చేయించవలెను;

(బి) ఖండము (ఎ)లో నిర్దేశించబడిన ఏదేని జంతువుతో తాకడానికి అవకాశం ఉన్న వస్తువులన్నింటిని పశువైద్యుడు ఆదేశించినట్టి రీతిలో శుద్ధి చేయవలెను లేదా వ్యయనము చేయవలెను;

(సి) పరీక్షించే నిమిత్తం ప్రతీ పశువైద్యుడు ఏదేని పశువును ఉంచిన లేదా ఉంచుటకు అవకాశమున్న ఏదేని ప్రదేశము లేదా ప్రాంగణములోకి ప్రవేశించుటకు అధికారము కలిగి ఉండును;

(డి) ఖండము (ఎ)లో నిర్దేశింపబడిన జంతువు యొక్క యజమాని లేదా దానికి బాధ్యత వహించిన ఎవరేని ఇతర వ్యక్తి, వెంటనే జంతువును విడిగా ఉంచవలెను, మరియు అంతేకాకుండా, పశువైద్యుడు ఆదేశించిన విధముగా ఆ వ్యాధి నివారణ, చికిత్స మరియు నియంత్రణ కొరకు అవసరమైనట్టి ఇతర చర్యలను తీసుకొనవలెను.

సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతపు అధిసూచనను ఉపసంహరించుకొనుట.

22. పశు వైద్యాధికారి, తాను యుక్తమని భావించునట్టి పరిశీలన జరిపిన తరువాత, ఏదేని సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతములో అనుసూచిత వ్యాధితో సాంక్రామిక వ్యాధి సోకిన ఏ జంతువు వల్ల ఎటువంటి భయము లేదా ప్రమాదము లేదని సంతృప్తి చెందిన యెడల, స్థానిక వార్తాపత్రికలో అందరికీ తెలిసే భాషలో అధిసూచన మరియు ప్రచురణ ద్వారా పైన పేర్కొన్న విధముగా ఆ ప్రాంతము సాంక్రామిక వ్యాధి ప్రబలిన ప్రాంతము కాదని ప్రఖ్యానించవలెను, అందుమీదట 21వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఆంక్షలు అన్నీ ప్రభావశూన్యము అగును.

## అధ్యాయము - IV

## సాంక్రామిక వ్యాధి సోకిన జంతువులు

సాంక్రామికవ్యాధి సోకిన జంతువులను వేరుగా ఉంచుట, పరీక్షించుట మరియు వాటికి చికిత్స చేయుట.

23.(1) పశు వైద్యునికి, నివేదిక అందినమీదట లేదా ఇతర విధముగా అనుసూచిత వ్యాధితో ఏదేని జంతువుకు సాంక్రామిక వ్యాధి సోకినదని తాను విశ్వసించడానికి కారణం ఉన్నపుడు, ఆయన వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా అట్టి జంతువు యొక్క యజమాని లేదా దానికి బాధ్యత వహించిన ఎవరేని ఇతర వ్యక్తిని ఈ క్రింది విధముగా ఆదేశించవచ్చును,-

(ఎ) స్పష్టంగా ఆరోగ్యంగా ఉన్న ఇతర జంతువుల నుండి దానిని వేరుగా ఉంచవలెను; లేదా

(బి) ఆ పరిస్థితులను బట్టి అవసరమగు రీతిగా దానికి అట్టి చికిత్సచేయించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)ని అనుసరించి ఏదేని చర్య తీసుకున్నపుడు, పశు వైద్యుడు వెంటనే వ్యాధికి సంబంధించి ఒక సవివరమైన నివేదికను పశు వైద్యాధికారికి అందజేయవలెను.

(3) పశు వైద్యుని నుండి నివేదిక అందిన మీదట, పశు వైద్యాధికారి సాధ్యమయినంత త్వరగా, ఆ జంతువును అంతేకాకుండా దానితో కలిసి తిరిగే అవకాశం ఉన్న ఏదేని ఇతర జంతువును కూడ పరీక్షించి మరియు అందు నిమిత్తం పరిస్థితులను బట్టి అవసరమగునట్టి పరీక్షకు మరియు వైద్య పరిశీలనకు జంతువును పంపవలెను.

(4) అట్టి పరీక్ష మరియు పరిశీలన జరిపిన తర్వాత, ఆ జంతువు అనుసూచిత వ్యాధులలో దేనితోను సాంక్రామిక వ్యాధికి గురికాలేదని పశు వైద్యాధికారి సంతృప్తి చెందిన యెడల, అతను అట్టి ఏ వ్యాధితోను, ఆ జంతువు సాంక్రామిక వ్యాధికి గురికాలేదని వ్రాతపూర్వక మైన ధ్రువ పత్రమును జారీచేయవలెను.

జంతువుల నుండి నమూనాలను సేకరించుట.

24.(1) ఏదేని అనుసూచిత వ్యాధితో ఒక జంతువుకు సాంక్రామిక వ్యాధి సోకినదని అనుమానించుటకు లేదా అట్టి సాంక్రామిక వ్యాధి వాస్తవంగా సోకుటకు భావించబడి ఉందని తెలుసుకునే నిమిత్తం లేదా ఏ అనుసూచిత వ్యాధితో జంతువు సాంక్రామిక వ్యాధికి గురి కాగల ఆ వ్యాధి స్వభావమును తెలుసుకునే నిమిత్తం అది అవసరమని పశు వైద్యాధికారి భావించినపుడు, పరిస్థితులను బట్టి అతను యుక్తమని భావించినట్టి పరీక్షలను నిర్వ ర్తించు నిమిత్తం, ఆ జంతువు నుండి అవసరమయిన విధముగా అతను అట్టి నమూనాలను సేకరించవచ్చును.

(2) పశు వైద్యాధికారి లేదా ఎవరేని ఇతర సమర్ధ అధికారి ఏదేని వ్యాధికిగాను జంతువుకు టీకాలు వేయబడినవా లేదా జంతువుకు వేసిన టీకాలు దానికి ఇచ్చుటలో వ్యాధి నిరోధక శక్తికి ఆ టీకాలు ఫలప్రదం అయినవా అనే విషయాన్ని తెలుసుకొనే నిమిత్తం ఏదేని జంతువు నుండి నమూనాలను సేకరించవలెను మరియు అతను అవసరమని భావించునట్టి రీతిలో నమూనాలను పరీక్షించవచ్చును.

సాంక్రామికవ్యాధికి గురైన జంతువులను సునాయాస మరణం కొరకు పాల్పడుట.

25. వ్యాధి జునోటిక్ ప్రాముఖ్యత కలిగినదయిన యెడల, ఆ ప్రాంతములోని ఇతర జంతువులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారించడానికి లేదా ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం కొరకు, అనుసూచిత వ్యాధిసోకిన జంతువును సునాయాస మరణం కొరకు అవసరం ఉందని పశు వైద్యాధికారి యుక్తమని భావించినట్లయితే, అతను ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని శాసనములో ఏమి ఉన్నప్పటికిని వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా జంతువును సునాయాస మరణం కొరకు ఆదేశించవచ్చును మరియు అతని సంతృప్తి మేరకు వెనువెంటనే మృత కళేబరమును వ్యయనము చేయవలెను.

మృత కళేబరము యొక్క వ్యయనము.

26. ఏదేని అనుసూచిత సాంక్రామిక వ్యాధి సోకిన లేదా సాంక్రామిక వ్యాధి సోకినట్లు అనుమానించబడిన ఏదేని జంతువు మరణించినపుడు, దానియొక్క మృత కళేబరమును (లేదా దానిలోని ఏదేని భాగమును) స్వాధీనము చేసుకున్న ప్రతివ్యక్తి విహితపరచినట్టి రీతిలో దానిని వ్యయనము చేయవలెను.

మృతకళేబర పరీక్ష నిర్వహించుటకు పశు వైద్య అధికారికి మరియు పశువైద్యునికి గల అధికారములు.

27.(1) ఏదేని అనుసూచిత వ్యాధికి సంబంధించిన సాంక్రామిక వ్యాధి వలన జంతువుకు మరణం కలిగినదని పశువైద్య అధికారి లేదా ఎవరేని పశు వైద్యునికి విశ్వసించడానికి కారణం ఉన్నయెడల, అతను జంతువు యొక్క మృత కళేబర పరీక్షను చేయవచ్చును లేదా పరీక్ష చేయించవలసిఉండును, మరియు అందునిమిత్తం అతను తగిన పరీక్ష మరియు మృతకళేబర పరీక్ష నిర్వహించు నిమిత్తము పాతిపెట్టిన ఏదేని జంతువు యొక్క కళేబరాన్ని వెలుపలికి తీసి అవసరమైన పరీక్ష నిర్వహించిన మీదట దానిని సరియైన విధముగా వ్యయనము చేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ప్రతి పరీక్ష మరియు మృత కళేబరం పరీక్షను విహితపరచబడిన రీతిలోను నిర్వహించవలెను మరియు అట్టి ప్రరూపములో మృత కళేబరం పరీక్ష నివేదికను తయారు చేయవలెను.

కొన్ని జంతువులను స్వాధీనపరచుకొనుట మరియు విడిచిపెట్టడం.

28. సాంక్రామిక వ్యాధి సోకిన లేదా సాంక్రామిక వ్యాధి సోకినట్లు అనుమానించ బడిన ఏదేని జంతువు యొక్క యజమానిని అని క్లెయిము చేయు వ్యక్తి లేనపుడు లేదా ఏదేని అట్టి జంతువుకు సంబంధించి ఇచ్చిన మాన్యమైన ఉత్తర్వు లేదా ఆదేశమును జంతువు నియంత్రణ గల యజమాని లేదా ఇతర వ్యక్తి తగువిధంగా పాటించకుండా ఉన్నపుడు, పశు వైద్య అధికారి లేదా ఎవరేని ఇతర సమర్ధ అధికారి తాను యుక్తమని భావించిన విధముగా జంతువును స్వాధీనం చేసుకొని జనసంచారము లేని ప్రదేశములో వదలివేయడం లేదా వేరుగా ఉంచడం అనేది అతని అభీష్టం మేరకు చేయవలసిఉంటుంది.

## అధ్యాయము - V
## అమలు మరియు పెనాల్టీలు

ఉత్తర్వులను అమలు పరచుట మరియు ఖర్చులను వసూలు చేయుట.

29.(1) ఈ చట్టము క్రింద చేసిన ఏదేని నియమము, అధిసూచన, నోటీసు, అభ్యర్ధన, ఉత్తర్వు లేదా ఆదేశము ద్వారా ఎవరేని వ్యక్తి ఏదేని చర్య తీసుకొనుట లేదా ఏదైనా చేయుట అవసరమైనపుడు,-

(ఎ) తన సంరక్షణలో ఉన్న లేదా తాను బాధ్యత వహించిన ఏదేని జంతువు, ఏదేని జంతు కళేబరము లేదా ఇతర వస్తువు విషయములో, వాటిని ఆ వ్యక్తి సత్వరమే అమలుపరచేటట్లు చూడవలెను;

(బి) దారి తప్పిన లేదా యజమాని లేని జంతువు, అట్టి జంతువు మృత కళేబరము లేదా దాని యొక్క భాగముల విషయములో, పురపాలిక లేదా సందర్భానుసారము పంచాయతీ వాటి సొంత వ్యయంతోనే సత్వరమే అమలుపరచేటట్లు చూడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన చర్యలను అందునిమిత్తము అనుమతించ బడునట్టి గడువు లోపల తీసుకొనని యెడల నోటీసు, అభ్యర్ధన, ఉత్తర్వు లేదా ఆదేశమును జారీచేయు అధికారి, చర్యలు తీసుకొనుట అవసరమైన వ్యక్తి లేదా పురపాలిక లేదా సందర్భానుసారముగా పంచాయతీ ఖర్చుతో తీసుకోవలసిన చర్యలను తీసుకొనవలెను లేదా తీసుకొనునట్లు చేయవలెను..

1974లో 2వది.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద తీసుకున్న ఏవేని చర్యల యొక్క ఖర్చులను, న్యాయస్థానము విధించిన జరిమానాలను వసూలు చేసుకొనేందుకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973, నిబంధించిన రీతిలో న్యాయస్థానముచే విధించబడిన జరిమానాల వలెనే అట్టి ఖర్చులను సంబంధిత వ్యక్తి లేదా పురపాలిక లేదా సందర్భానుసారముగా పంచాయతీ నుండి వసూలు చేసుకొనవలెను.

గ్రామాధికార్లు, మున్నగువారు సహాయపడవలసి ఉండుట.

30. పురపాలక, పంచాయతీ లేదా గ్రామ అధికారులందరు మరియు రాజ్య ప్రభుత్వ గ్రామీణ మరియు పాడిపరిశ్రమాభివృద్ధి, రెవిన్యూ, వ్యవసాయ, పశుసంవర్ధన మరియు పశు వైద్య శాఖల అధికారులందరు-

(ఎ) ఒక ప్రాంతములో ఏదేని జంతువు లేదా జంతుజాతులలో నెలకొని ఉన్న అనుసూచిత వ్యాధికి సంబంధించి ఆ ప్రాంతములోని అధికారితాపరిధి కలిగిఉన్న వైద్య అధికారి మరియు పశు వైద్యునికి సత్వర సమాచారం అందించుటకు;

(బి) ఏదేని అనుసూచిత వ్యాధి అకస్మాత్తుగా ప్రబలకుండా లేదా వ్యాపించకుండా నివారించుటకు అవసరమయిన అన్ని చర్యలను తీసుకొనుటకు; మరియు

(సి) ఈ చట్టము క్రింద పశువైద్య అధికారి మరియు పశు వైద్యుడు తమ కర్తవ్యముల నిర్వహణలోను లేదా తమ అధికారములను వినియోగించుటలోను వారికి సహాయపడుటకు

బద్ధులై ఉండవలెను.

ప్రాధికారము లేకుండా టీకాలు వేసినట్లు ధ్రువపత్రమును జారీచేసినందుకు లేదా లోపభూయిష్ఠ మైన టీకాల మందును ఉపయోగించినందుకు పెనాల్టీ.

31. ఎవరేని వ్యక్తి,-

(ఎ) ఈ విషయంలో ప్రాధికారము లేదా సమర్థ ప్రాధికారము లేకుండా; లేదా

(బి) ఏవిధంగానైనా లోపభూయిష్ఠమైనదని తెలిసియు టీకాల మందును ఉపయోగించిన తర్వాత

టీకాలు వేసిన ధ్రువపత్రంను జారీచేసిన యెడల;

అతడు ఐదువేల రూపాయల జరిమానాతోను లేదా జరిమానా చెల్లించని సందర్భములో ఒక మాసము వరకు విస్తరించగల కారావాసంతోను, మరియు తదుపరి అపరాధము విషయములో పదివేల రూపాయల జరిమానాతోగాని లేదా మూడు మాసముల వరకు విస్తరించగల కారావాసంతోనూ శిక్షింపబడదగి ఉండును.

పెనాల్టీలు.

32. ఈ చట్టపు నిబంధనలను ఉల్లంఘించిన లేదా సమర్థ అధికారి తన కర్తవ్యములను నిర్వహించుటలో ఆయనకు ఆటంకము కలిగించిన ఎవరేని వ్యక్తి ఒక వేయి రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను, మరియు పెనాల్టీని చెల్లించుటలో విఫలుడైన సందర్భంలో ఒక మాసము వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను, మరియు ఏదేని తదుపరి అపరాధము (31వ మరియు 33వ పరిచ్ఛేదముల విషయములో తప్ప ఈ చట్టము యొక్క అదే నిబంధన లేదా ఏదేని ఇతర నిబంధన క్రింద) విషయములో రెండు వేల రూపాయల జరిమానాతోను, లేదా పెనాల్టీ చెల్లించని సందర్భములో రెండు మాసముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను శిక్షింపబడదగి ఉండును.

సాంక్రామిక వ్యాధి సోకిన జంతువును లేదా మృత కళేబర మును నది మున్నగు వాటి లోనికి తరలించినందుకు పెనాల్టీ.

33. మరణించిన సమయములో ఏదేని జంతువుకు సాంక్రామిక వ్యాధి సోకినదని తెలిసి ఏదేని జంతువు యొక్క మృత కళేబరము లేదా దాని ఏదేని భాగమును ఏదేని నది, సరస్సు, కాలువ లేదా ఏదేని ఇతర నీటి స్థావరములో పడవేసిన లేదా పడవేయుటకు కారణమయిన లేదా అనుమతించిన వారెవరైనను, శిక్షింపబడదగు అపరాధము చేసిన వారగును మరియు, దోషస్థాపన జరిగిన పిమ్మట మొదటి అపరాధము విషయములో రెండు వేల రూపాయల జరిమానాతోను లేదా జరిమానా చెల్లించని సందర్భములో ఒక మాసము కారావాసముతోను మరియు తదుపరి దోషస్థాపన విషయములో ఐదువేల రూపాయల జరిమానాతోను లేదా మూడు మాసముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేదా రెండింటితోను కూడా శిక్షింపబడదగి ఉండును.

కంపెనీలచే అపరాధములు.

34.(1) ఈ చట్టము క్రింద అపరాధమును ఒక కంపెనీ చేసినపుడు, ఆ అపరాధము జరిగినపుడు ఆ కంపెనీకి ఇన్-ఛార్జి అయి ఉండిన లేక ఆ కంపెనీ వ్యాపార నిర్వహణకు ఉత్తరదాయియై యుండిన ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీయు, ఆ అపరాధము చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోను కావలెను:

అయితే, అట్టి వ్యక్తి తనకు తెలియకుండా అపరాధము జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగుటను నివారించుటకు తాను తగిన జాగ్రత్త తీసుకున్నట్లు రుజువు చేసిన యెడల ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఈ చట్టములో నిబంధించబడినట్టి ఏ శిక్షకును గురిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమున్నప్పటికినీ, ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండి, ఆ అపరాధమును ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో, లేక మౌనానుకూలతతో జరిగినదని లేక ఆ అపరాధము ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైన యెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఆ కంపెనీ యొక్క ఇతర అధికారి కూడ అట్టి అపరాధమును చేసినట్లు భావించబడవలెను మరియు తదనుసారము చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

<u>విశదీకరణ:-</u> ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమనికాయము అని అర్థము మరియు ఈ పద పరిధి యందు ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనము క్రింద రిజిస్టరు అయిన లేక రిజిస్టరు అయినట్లు భావించబడిన సహకార సంఘము, ఫర్మ్ లేక వైయక్తిక ఇతర అసోసియేషను చేరి ఉండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మ్‌లోని ఒక భాగస్వామి అని అర్థము.

## అధ్యాయము - VI

## వ్యాధికారక సూక్ష్మజీవి వంటి వాటిపై ముందు జాగ్రత్త చర్యలు.

వ్యాధికారక సూక్ష్మజీవి తప్పించుకోకుండా నివారణ.

35.(1) టీకామందులు, సిరం, రోగనిర్ధారణలు లేదా కిమోథిరొపెటిక్ ఔషధములకు సంబంధించి తయారీ, పరీక్ష లేదా పరిశోధనలో నిమగ్నమైయున్న మరియు ఏదేని అనుసూచిత వ్యాధి నివారణ లేదా చికిత్సకు ఉద్దేశించబడిన ప్రతి సంస్థ, లాబొరేటరీ లేదా క్లీనిక్ లో ఈ క్రింది వాటి కొరకు తగినన్ని ముందు జాగ్రత్త చర్యలను తీసుకొనవలెను, అవేవనగా,-

(ఎ) ఏదేని అనుసూచిత వ్యాధికి వ్యాధికారక సూక్ష్మజీవి తప్పించుకోకుండా లేదా ఇతరవిధముగా విడుదల కాకుండా ఉండేటట్లు చూచుటకు;

(బి) ఏదేని అట్టి తప్పించుకోకుండా లేదా విడుదల కాకుండా ఉండుటకు సంరక్షణగా ఉండుటకు; మరియు

(సి) ఏదేని విధముగా తప్పించుకున్న సందర్భములో సంబంధిత ప్రతి వారికి దానిని హెచ్చరిక చేయుటకు మరియు పరిరక్షించుటకు;

(2) ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ,-

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన విధముగా తయారీ, పరీక్ష లేదా పరిశోధన నిమిత్తం ఉపయోగించిన, లేదా

(బి) ఏదేని అనుసూచిత వ్యాధిని తీసికొనిపోయే లేదా వ్యాపింపజేసే అవకాశం ఉన్న

- ప్రతి జంతువును సంస్థ, లాబొరేటరీ లేదా క్లినిక్ కు ఇన్-ఛార్జి లేదా సందర్భానుసారంగా నియంత్రణ కలిగి వుండి ఆ ఉప-పరిచ్ఛేదములో నిర్దేశించబడిన వ్యక్తిచే సునాయాస మరణం కొరకు మరణింపజేసి మరియు వ్యయనము చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన సంస్థ, లాబొరేటరీ లేదా క్లినిక్ కు ఇన్-ఛార్జి లేదా నియంత్రణ కలిగి ఉన్న ప్రతివ్యక్తి, ఉప-పరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2) నిబంధనలను పాటించవలెను; మరియు అట్లు పాటించని సందర్భములో ఇరవై వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను లేదా ఆరు మాసముల వరకు విస్తరించగల కారావాసముతోను లేదా రెండింటితోను శిక్షింపబడదగి ఉండును మరియు టీకాల మందులు లేదా మందులు తయారుచేయుసంస్థ వాణిజ్యపరమయిన సంస్థ అయినపుడు, ఒక సంవత్సరం కాలావధి పాటు దాని లైసెన్సును తాత్కాలికంగా నిలుపుదల చేయుటను కూడ విధించవచ్చును.

## అధ్యాయము - VII
## వివిధములు.

ప్రత్యాయోజనము చేయు అధికారము.

36. రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా, 42వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నియమములు చేయు అధికారములు తప్ప, ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద దానికి ఒసగబడిన అధికారములన్నిటిని లేదా ఏవేని అధికారములను ఎవరేని అధికారికి లేదా దానికి ఆధీనస్థ ప్రాధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

ప్రభుత్వ నియంత్రణకు అధ్యధీనమై అధికారులు మరియు ప్రాధికారులు తమ కృత్యములను నిర్వర్తించుట.

37. కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము ఆయాసమయములందు చేయునట్టి ఈ చట్టపు నిబంధనలకు అసంగతంకానట్టి ఉత్తర్వుల ప్రకారం ఈ చట్టము క్రింద అధికారులు మరియు ప్రాధికారులందరు ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద వారికి ఒసగబడిన లేదా వారిపై విధించబడిన అధికారములను వినియోగించవలెను మరియు కర్తవ్యములను నిర్వ ర్తించవలెను

అనుసూచిని సవరించుటకు అధికారము.

38.(1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఏదేని జంతువు యొక్క వ్యాధిని అనుసూచిలో చేర్చుట లేదా అనుసూచి నుండి లుప్తము చేయవచ్చును మరియు సదరు వ్యాధి అధిసూచన తేదీ నుండి అనుసూచికి చేర్చబడినట్లు లేదా దాని నుండి లుప్తము చేయ బడినట్లుగా భావించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ప్రతి అధిసూచనను, దానిని జారీ చేసిన తర్వాత సాధ్యమయినంత త్వరగా పార్లమెంటు ఉభయ సదనముల సమక్షము నందుంచవలెను.

ఆదేశములను జారీచేయుటకు అధికారము.

39. కేంద్ర ప్రభుత్వము, జంతువుల యొక్క ఏవేని సాంక్రామిక లేదా అంటు వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు నిర్మూలన చేయు లక్ష్యంతో, అనుసూచిత వ్యాధులు మరియు టీకాలు వేయు విషయములో అట్టి రిటర్నులు మరియు గణాంకములను సమర్పించుట కొరకు, తాను యుక్తమని భావించిన విధముగా మరియు ప్రతి అట్టి ఆదేశమును పాటించుట కొరకు ఆదేశములతోసహా, ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వమునకు లేదా ఇతర ప్రాధికార సంస్థలకు ఆయాసమయములందు అట్టి ఆదేశములను జారీచేయ వచ్చును.

కొంతమంది వ్యక్తులు పబ్లిక్ సేవకులుగా ఉండుట. 1860లోని 45వది

40. ఈ చట్టము క్రింద ఏదేని అధికారమును వినియోగించు లేదా ఏదేని కర్తవ్యమును నిర్వహించు ప్రతి సమర్ధ అధికారి, డైరెక్టరు మరియు పశువైద్య అధికారి భారత శిక్షాస్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్ధపరిధిలో పబ్లిక్ సేవకులుగా భావింపబడవలెను.

చిక్కులను తొలగించు టకు అధికారము.

41.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకము లేక ఉపయుక్తమని భావించునట్లుగా ఈ చట్టపు ప్రయోజనము లకు అసంగతము కానట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అట్టి ఉత్తర్వు ఏదియు చేయబడరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తర్వును దానిని చేసిన పిమ్మట వీలైనంత త్వరగా పార్లమెంటు ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

కేంద్రప్రభుత్వము నకు నియమములు చేయుటకు గల అధికారము.

42.(1) కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా, పూర్వ ప్రచురణ షరతుకు లోబడి, ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించుయు మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము వాటిల్లకుండా అట్టి నియమములు, ఈ క్రింది అన్నీ లేదా ఏవేని విషయముల కొరకు నిబంధించ వచ్చును, అవేవనగా:-

(ఎ) 9వ పరిచ్ఛేదము క్రింద, టీకాలు వేసిన ధ్రువపత్రపు ప్రరూపము మరియు అట్టి ధ్రువ పత్రములో ఉండవలసిన వివరములు;

(బి) 26వ పరిచ్ఛేదము క్రింద మృత కళేబరమును వ్యయనము చేయు రీతి;

(సి) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద పరీక్ష మరియు మృతకళేబర పరీక్ష చేయు రీతి మరియు 27వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద మృత కళేబర పరీక్ష నివేదిక ప్రరూపము;

(డి) కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడవలసిన లేక చేయబడవలసిన నియమములకు సంబంధించి ఏదేని ఇతర విషయము.

రాజ్య ప్రభుత్వమునకు నియమములు చేయుటకు గల అధికారము.

43.(1) రాజ్య ప్రభుత్వము, అధిసూచన ద్వారా మరియు కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము వాటిల్లకుండా అట్టి నియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద, క్వారంటైన్ క్యాంపునకు ఇన్-ఛార్జి వహించు అధికారిచే మంజూరు చేయబడవలసిన అనుజ్ఞాపత్రము ప్రరూపము;

(బి) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జంతువులకు నిర్బంధముగా టీకాల నిర్వహణ మరియు గుర్తులు వేయుటకు చెక్ పోస్టు వద్ద లేదా క్వారంటైన్ క్యాంపు వద్ద పరీక్ష చేయు రీతి మరియు నిరోధించు కాలావధి మరియు ప్రవేశ అనుజ్ఞాపత్రమును జారీచేయు ప్రరూపము మరియు రీతి;

(సి) రాజ్య ప్రభుత్వముచే చేయబడవలసిన లేదా చేయబడునట్టి నియమమునకు సంబంధించిన ఏదేని ఇతర విషయము.

నియమములను ఉంచుట.

44.(1) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును మరియు దానిని చేసిన వెంటనే వీలైనంత త్వరగా పార్లమెంటు అధివేశనములోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున

ఉంచవలెను, అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పినట్టి అధివేశనమునకు, లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు అంగీకరించినచో లేక ఉభయసదనములు ఆ నియమము చేయరాదని అంగీకరించినచో అటు పిమ్మట ఆ నియమము, అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ఎట్టి ప్రభావము కలిగియుండదు, అయినప్పటికినీ, అట్టి మార్పుగాని లేక రద్దుగాని అంతకు పూర్వము, ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

(2) ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము, దానిని చేసిన వెంటనే రాజ్య శాసనమండలి సమక్షములో ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు.
1899లోని 13వది
1910లోని 5వది.

45. ఈ చట్టము ప్రారంభములోకి వచ్చిన మీదట-

(i) గ్లేండర్స్ (అశ్రు వ్యాధి విశేషం) మరియు ఫార్సి చట్టము, 1899;

(ii) డౌరీన్ చట్టము, 1910; మరియు

(iii) ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా ఉన్నంత వరకు, ఏదేని రాజ్యము యొక్క ఏదేని ఇతర తత్సంబంధమైన శాసనం

రద్దు కావలెను:

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఈ క్రింది వాటి విషయములో,

(ఎ) ఏదేని అట్టి శాసనం నిబంధన యొక్క పూర్వపు అమలు లేదా దాని క్రింద తగువిధముగా చేసిన లేదా భరించిన దేనిపైనను ప్రభావము;

(బి) ఏదేని అట్టి శాసనము యొక్క నిబంధన క్రింద ఏదేని హక్కు, విశేషాధికారము, బాధ్యత లేక దాయిత్వమును పొందిన, ఒనగూరిన లేక చేసిన దేనిపైనను ప్రభావము;

(సి) ఏదేని అట్టి శాసనము యొక్క నిబంధనల క్రింద ఏదేని అపరాధమునకు సంబంధించిన ఏదేని పెనాల్టీ, సమపహరణ లేక శిక్షపై ప్రభావము; లేక

(డి) పైన చెప్పబడిన విధముగా ఏదేని అట్టి హక్కు, విశేషాధికారము, బాధ్యత, దాయిత్వము, పెనాల్టీ, సమపహరణ లేక శిక్షకు సంబంధించి ఏదేని దర్యాప్తు, శాసనిక ప్రొసీడింగులు లేక ప్రత్యుపాయము; మరియు ఏదేని అట్టి దర్యాప్తు, శాసనిక ప్రొసీడింగు లేక ప్రత్యుపాయము, పైన పేర్కొన్న శాసనిక నిబంధనలు కొనసాగియున్నట్లుగా కొనసాగవచ్చును, ప్రారంభించ వచ్చును; లేక అమలు చేయవచ్చును మరియు ఏదేని అట్టి పెనాల్టీ, సమపహరణ మరియు శిక్షను విధించుటపై ప్రభావము

-చూపదు.

అయితే ఇంకనూ, జారీచేసిన ఏదేని అధిసూచన, ఉత్తర్వు, నోటీసు లేదా రసీదు లేదా చేసిన ప్రఖ్యానంతోపాటు, ఏదేని అట్టి శాసన నిబంధన క్రింద చేసిన దేనినైనను లేదా తీసుకున్న ఏ చర్య పైనను, ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతముగాలేనంత వరకు ఈ చట్టపు తత్ సంబంధమైన నిబంధనల క్రింద చేసినట్లుగా లేక తీసుకొన్నట్లుగా జారీ చేసినట్లుగా భావించబడవలెను మరియు ఈ చట్టము క్రింద రద్దు చేయబడునంత వరకు చేసిన దేనినైనను లేదా తీసుకొనిన ఏ చర్యయైనను తదనుసారముగా అమలులో కొనసాగవలెను.

## అనుసూచి

### (2 (ఒ) మరియు 38 పరిచ్ఛేదములను చూడుము)

(ఎ) బహుళ జాతుల వ్యాధులు

1. ఆంత్రాక్స్ (దొమ్మరోగం).
2. ఆజిస్ జికిస్ వ్యాధి.
3. బ్లూ టంగ్ (గొర్రెలకు వచ్చు ఒక జబ్బు).
4. బ్రుసిల్లోసిస్.
5. క్రిమియన్ కాంగో హెమరిజిక్ ఫీవర్.
6. ఎకైనో కొక్కొసిస్/హైడాటిడోసిస్.
7. ఫుట్ అంట్ మౌత్ వ్యాధి.
8. హార్ట్‌వాటర్.
9. జపానీస్ ఎన్‌సిఫాలిటిస్ (జపానీస్ మెదడు వాపు వ్యాధి).
10. లెప్టో స్పైరోసిస్.
11. న్యూవరల్డ్ స్క్రూ వార్మ్ (కోచిలోమియా హొమినివొరాక్స్).
12. ఓల్డ్ వరల్డ్ స్క్రూ వార్మ్ (క్రిసోమియా బిజ్యానా).
13. పేరా ట్యూబర్ క్యులోసిస్.
14. క్యూ ఫీవర్.
15. రాబీస్.
16. రిఫ్ట్ వ్యాలీ ఫీవర్.
17. రైండర్ పెస్ట్, దొమ్మ రోగం (పశు సంబంధ) చీడ పొరుడు.
18. ట్రిచినిల్లోసిస్.
19. తులరేమియా.
20. వెసిక్యులర్ స్టోమాటైటిస్.
21. వెస్ట్ నైల్ ఫీవర్.

(బి) పశువుల వ్యాధులు.

1. బోవినే అన్‌ప్లాస్మాసిస్.
2. బోవినే బాబెసియోసిస్.
3. బోవినే జెనిటల్ క్యాంపిలొబాక్టిరియోసిస్.
4. బోవినే స్పాంజిఫోరం ఎన్ సిఫాలోపాథి.
5. బోవినే ట్యూబర్ క్యులోసిస్.
6. బోవినే వైరల్ డయోరియా. (బోవినే వైరల్ అతిసారం).
7. కాంటేజియస్ బోవినే ప్లిరోపినోమోనియా.

8. ఎన్ జోటిక్ బోవినే లికోసిస్.
9. హెమరిజిక్ సెప్టికామియా (రక్తస్రావము).
10. ఇన్ ఫెక్టియస్ బోవినే రెహినోట్రాచిటిస్/ఇన్ ఫెక్టియస్ పుస్ట్యులార్ ఉల్వోవాజినిటిస్.
11. లంపిస్కిన్ వ్యాధి.
12. మాలిల్ గ్ నెంట్ కెటారల్ ఫీవర్.
13. ధీయిలిరియోసిస్.
14. త్రికోమోనోసిస్.
15. ట్రిపనొసోమోసిస్.

(సి) గొర్రె మరియు మేకల వ్యాధులు.

1. కాప్రిన్ ఆర్థటిస్/ఎన్ సిఫాలిటిస్.
2. కాంటేజియస్ అగలాక్టియా.
3. కాంటేజియస్ కాప్రిన్ ప్లురో న్యుమోనియా,
4. ఎన్‌జోటిక్ ఎబోర్షన్ ఆఫ్ ఇవ్యూన్ (ఒవైన్ క్లామిడోసిస్)
5. మ్యాడి-విస్న
6. నైరోబి గొర్రె వ్యాధి
7. ఒవైన్ ఎపిడిడిమిటిస్ (బ్రుసెల్లాఓవిస్)
8. పెస్టిడెస్ పెటెటిస్ రుమినెంట్స్.
9. సల్ మోనిల్లొసిస్ (ఎస్. అబర్ట్యుసొవిస్)
10. స్కాౄపి.
11. గొర్రె పాక్స్ మరియు మేకల పాక్స్.

(డి) అశ్వ సంబంధిత వ్యాధులు.

1. ఆఫ్రికన్ హార్స్ సిక్ నెస్.
2. కాంటేజియస్ ఈక్విన్ మెట్రిటిస్
3. డౌరిన్
4. ఈక్విన్ ఎన్ సిఫాలొమైలిటిస్ (ఈస్టరన్).
5. ఈక్విన్ ఎన్ సిఫాలొమైలిటిస్ (వెస్టరన్).
6. ఈక్విన్ ఇన్ఫెక్టియస్ అనీమియా.
7. ఈక్విన్ ఇన్ ఫ్లుయింజా.
8. ఈక్విన్ పైరోప్లాస్మొసిస్
9. ఈక్విన్ రినొపినుమోనిటిస్.
10. ఈక్విన్ వైరల్ ఆర్టిరిటిస్.

11. గ్లేండర్స్ (అశ్రువ్యాధి విశేషం).
12. సుర్రా (ట్రిపనోసోమా ఇవాన్సి).
13. వెనిజులన్ ఈక్విన్ ఎన్ సెఫలోమైలిటిస్.

(ఇ) **పందుల వ్యాధులు.**

1. ఆఫ్రికన్ స్వైయిన్ ఫీవర్.
2. క్లాసికల్ స్వైయిన్ ఫీవర్.
3. నిఫ వైరస్ ఎన్ సిఫాలిటిస్.
4. పోర్సిన్ సిస్టిసిర్ కోసిస్.
5. పోర్సిన్ రిప్రొడక్టివ్ అండ్ రెస్పిరేటరీ సిండ్రోమ్.
6. స్వైయిన్ వెస్క్యులర్ వ్యాధి.
7. ట్రాన్స్ మిసబుల్ గాస్ట్రోఎంటెరిటిస్.

(ఎఫ్) **పక్షుల వ్యాధులు.**

1. ఎవియన్ క్లామిడియోసిస్.
2. ఎవియన్ ఇన్ ఫెక్టిసియస్ బ్రోంకైటిస్
3. ఎవియన్ ఇన్ ఫెక్టిసియస్ లార్యింగొట్రచిటిస్.
4. ఎవియన్ మైకోప్లాస్మొసిస్. (ఎం. గల్లిసెప్టికం)
5. ఎవియన్ మైకొప్లాస్మొసిస్. (ఎం. సినోలియె)
6. డక్ వైరస్ హెపటైటిస్.
7. ఫౌల్ కలరా.
8. ఫౌల్ టైఫాయిడ్.
9. హైలీపాథోజెనిక్ ఎవియన్ ఇన్ ఫ్లుయింజా అండ్ లోఫాథోజెనిక్ ఎవియన్ ఇన్ ఫ్లుఎంజా ఇన్ పౌల్ట్రి.
10. ఇన్ ఫెక్టియస్ బర్సల్ వ్యాధి (గుంబారో వ్యాధి)
11. మారెక్స్ వ్యాధి.
12. న్యూక్యాజిల్ వ్యాధి.
13. పుల్లోరం వ్యాధి.
14. టర్కీ రినోట్రాచిటిస్.

(జి) **ల్యాగోమార్ఫ్ వ్యాధులు.**

1. మైక్సోమాటోసిస్.
2. ర్యాబిట్ హెమొర్హాజిక్ వ్యాధి.

(హెచ్) **తేనెటీగల వ్యాధులు.**

1. అకరాపిసోసిస్ ఆఫ్ హనీబీస్.
2. అమెరికన్ ఫౌల్ బ్రూడ్ ఆఫ్ హనిబీస్.
3. యూరోపియన్ ఫౌల్ బ్రూడ్ ఆఫ్ హనీబీస్.
4. స్మాల్ హైవ్ బెటిల ఇన్ఫెస్టేసన్ (అథినా టుమిద).
5. ట్రోపిలాల్యాప్స్ ఇన్ ఫెస్టేషన్ ఆఫ్ హనిబీస్.
6. వర్రూసిస్ ఆఫ్ హనీబీస్.

(ఐ) **మత్స్య వ్యాధులు.**

1. ఎఫిజూటిక్ హెమటొపొయిటిక్ నెక్రొసిస్.
2. ఇన్ ఫెక్టియస్ హైమోటొపాయిటిక్ నెక్రొసిస్.
3. స్ప్రింగ్ వైరామియా ఆఫ్ కార్ప్.
4. వైరల్ హిమోర్హజిక్ సెప్టిక్యామియా.
5. ఇన్ ఫెక్టియస్ పాంక్రియాటిక్ నెక్రొసిస్
6. ఇన్ ఫెక్టియస్ సల్మాన్ ఎనీమియా
7. ఇఫిజూటిక్ అల్సరేటివ్ స్విండ్రోమ్
8. బాక్టీరియల్ కిడ్ని వ్యాధి. (రేనిబాక్టీరియమ్ సల్మోనినారం)
9. గైరొడాక్టిలోసిస్. (గైరొడాక్టిలస్ సాలరిస్).
10. రెడ్ సీబ్రీమ్ ఇరిడొ వైరల్ వ్యాధి.

(జె) **మొలస్క (నత్త మొదలగు జాతుల) (మెల్లూజ్) వ్యాధులు.**

1. ఇన్ ఫెక్షన్ విత్ బొనామియా ఒస్ట్రెయి.
2. ఇన్ ఫెక్షన్ విత్ బొనామియా ఎక్సైటియోసా.
3. ఇన్ ఫెక్షన్ విత్ మార్టిలియా రిఫ్రెంజిన్స్.
4. ఇన్ ఫెక్షన్ విత్ మైక్రో సైటోస్ మాకిని
5. ఇన్ ఫెక్షన్ విత్ పెర్కిన్ సస్ మారినస్.
6. ఇన్ ఫెక్షన్ విత్ పెర్కిన్ సస్ ఒల్సిని
7. ఇన్ ఫెక్షన్ విత్ జినోహలియోటిస్ క్యాలిఫోర్నిఎన్ సిస్.

(కె) **క్రస్టేషియన్ (ఒక జాతి సముద్ర జంతువు) వ్యాధులు.**

1. టౌరా స్విండ్రోమ్.
2. వైట్ స్పాట్ వ్యాధి (తెల్లమచ్చ వ్యాధి).
3. యెల్లోహెడ్ వ్యాధి.
4. టెట్రాహెడ్రల్ బాకులో వైరోసిస్ (బాకులో వైరస్ పినాయ్)

5. స్ఫెరికల్ బాకులో వైరోసిస్ (పీనస్ మోనోడన్-టైప్ బాకులో వైరస్).
6. ఇన్ ఫెక్టియస్ హైపోడెర్మల్ అండ్ హెమటోపోయిటిక్ నెక్రోసిస్
7. క్రేఫిష్ ప్లేగు (అపనోమైసిస్ అస్టాసి)

(ఎల్) <u>ఇతర వ్యాధులు.</u>

1. క్యామెల్ పాక్స్.
2. లిష్ మానియోసిస్.